స్పెషలాఫీసర్‌గా శ్రీనివాసులు

పెద్దతిప్పసముద్రం: జగనన్న సురక్ష కార్యక్రమం మండల స్పెషలాఫీసర్‌గా ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాసులును నియమించారు. శుక్రవారం ఆయన ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డితో కలసి పలు గ్రామాల్లో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. అర్హులందరికీ న్యాయం జరిగేలా వలంటీర్లు ఇంటింటా తిరిగి పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

దారి విషయమై పోలీసులకు ఫిర్యాదు

తంబళ్లపల్లె: మండలంలోని బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీ బోడికిందపల్లెకు చెందిన రైతులు మారప్పరెడ్డి, ఈశ్వర్‌రెడ్డిలు తమ పొలంలోకి వెళ్లనీయకుండా దారికి అడ్డు వేశారని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు వివరాలు. గత కొన్నేళ్లుగా పొలాలకు వెళ్లేందుకు దారి ఉండేదని అదే గ్రామానికి చెందిన వెంకటరెడ్డి, మరికొందరు కక్షపూరితంగా వ్యవహరిస్తూ తమకు దారి లేకుండా ఘర్షణలకు వస్తున్నారని ఆరోపించారు. మకు న్యాయం చేయాలని ఫిర్యాదు దారులు కోరారు.

విద్యాసామగ్రి వితరణ

తంబళ్లపల్లె: రిటైర్డ్ టీచర్ జీవీ ప్రసాద్ గతంలో తాను పనిచేసిన పలు పాఠశాలలకు ప్రతి ఏడాది విద్యాసామగ్రిని వితరణగా ఇస్తున్నాడు. శుక్రవారం మండల కేంద్రంలోని ఈస్ట్‌పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు, పెన్సిళ్లు, రబ్బర్లను అందజేశారు. ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడులు విద్యాసామగ్రిని పిల్లలకు అందజేసి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. రిటైర్డ్ అయినప్పటికీ పేద విద్యార్థులకు తన సహకారం అందించడంపై జీవీ ప్రసాద్‌ను అభినందించారు. కార్యక్రమంలో టీచర్ సాంబశివ, ఎమ్మార్పీ సుధాకర్, పాఠశాల కమిటీ ఛైర్మన్ శివయ్య పాల్గొన్నారు.

పోస్ట్‌మాస్టర్ సేవలు మరువలేనివి

కలికిరి: స్థానిక తపాళా కార్యాలయంలో విధులు నిర్వహించిన పోస్ట్‌మాస్టర్ నిరంజన్ కుమార్ సేవలు మరువలేనివని వాల్మీకిపురం పోస్టల్ ఇన్స్‌పెక్టర్ విజయ్ భాస్కర్ అన్నారు. మూడేళ్లు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన పోస్ట్‌మాస్టర్‌ను శుక్రవారం స్థానిక కార్యాలయంలో తపాళాశాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

ఇరూపాక్షమ్మకు ప్రత్యేక పూజలు

కలకడ : మండలంలోని కె.బాటవారిపల్లె పంచాయతీ కొత్తగాండ్లపల్లె గ్రామ దేవత ఇరూపక్షమ్మకు చాందినీబండి కట్టి ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కులులు తీర్చుకున్నారు. ఆషాడ మాసం తొలి గురువారం రాత్రి నిర్వహించే వేడుకలను గ్రామస్తులు అందరూ కలిసి ఉత్సవంలా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఇంటింటి నుంచి ఏటా బోనం సమర్పించి చాందినీ బండి ఏర్పాటు చేసి ఆలయ ప్రదక్షణలు చేశారు.

మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించండి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : పేదల సంక్షేమమే లక్ష్యంగా మంచి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మేళ్లచెరువు పంచాయతీ నల్లగుట్టపల్లె, చీపాటివారిపల్లె, చెన్నప్పగారిపల్లె, బలిజపల్లె, మేళ్లచెరువు కస్పాలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వివరాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఇచ్చిన హామీల మేరకు ఏ ఒ ఒక్క సంక్షేమ పథకాలు ఆగకుండా ప్రకటించిన తేదీకి లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. మేళ్లచెరువు గ్రామ పంచాయతీకి అవసరమైన 20 విద్యుత్ స్తంభాలు అప్పటికప్పుడే ట్రాన్స్‌కో అధికారుల ద్వారా ఏర్పాటు చేశారు. అవసరమైన గ్రామాల్లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు సత్వర చర్యలు చే పడుతామని హామీ ఇచ్చారు. గడప గడపలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు చిన్నకొండయ్య, డాక్టర్ హబీబ్‌బాషా, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్.వి. చలపతి, ఎంపీపీ కిరణ్ కుమార్‌నాయుడు, నాయకులు రూపేంద్రనాయుడు, రవి, శ్రావణ్, నాగరాజు, వెంకటరమణనాయుడు, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని రేగళ్ల పంచాయతీకి చెందిన 20 కుటుంబాలకు పైగా టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో చెంగల్‌రావు, నారాయణరావు, ఎం. నాగరాజ, యూసుఫ్‌సాహెబ్, హైదర్ వలి, సురేంద్రరెడ్డి, వై. మురళి, నౌషాద్, బి. జనార్ధన, ఇ. బాలసుబ్రమణ్యంరావు, రాజ, ప్రతాప్, లక్ష్మీపతి, మునిరాజ, చాన్‌బాషా, వెంకటాచలపతి తదితరులు ఉన్నారు. స్థానిక నాయకులు దేవేంద్రరెడ్డి, సర్దార్‌బాషా, నక్కా వెంకటరమణ, రామచంద్రారెడ్డి, బాలసుబ్రమణ్యం, మహేష్ పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రతి ఇంటికీ సంక్షేమ కాంతులు

వాల్మీకిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్త ఇందిరమ్మ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే సర్టిఫికెట్లను అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అర్హత కలిగి ఉండి పథకాలను రాకుండా ఉన్న వారిని గుర్తించి వారికి పథకాలను అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న పాలనలో విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా ద్వారా ప్రతి రైతుకు ఏటా రూ.13,500 పెట్టుబడి సాయం అందజేస్తున్నారని గుర్తు చేశారు. అన్నివర్గాల వారికి మంచి చేస్తూ వస్తున్న ముఖ్యమంత్రి అందరి గుండెల్లో కొలువై ఉన్నాడన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోమారు ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఈఓ ఉదయ్ కుమార్, సర్పంచ్ గంగులమ్మ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, నాయకులు నీళ్ల భాస్కర్, కేశవ రెడ్డి, శ్రీధర్‌రాయల్, రఘు, సురేష్ రెడ్డి, రాయుడు, నరసింహులు, షాహెద్, శివారెడ్డి, సత్యపాల్ రెడ్డి, రాజేష్, ఆనంద్, విశ్వనాథ్, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

టమాటా మార్కెట్‌లో 'ఫిర్యాదుల పెట్టె'



ఫిర్యాదుల పెట్టెను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ తట్టి శారదమ్మ

మదనపల్లె : రైతులు తమ సమస్యలను చెప్పుకునేందుకు వీలుగా మార్కెట్‌కమిటీ కార్యాలయ ఆవరణలో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తున్నట్లు చైర్‌పర్సన్ తట్టిశారదమ్మ, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫిర్యాదుల పెట్టెను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. మార్కెట్లో రైతుల శ్రేయస్సు కోసం జాక్‌పాట్, అధిక కమీషన్ల వసూలును పూర్తిగా నిషేధించామన్నారు. అలాగే రైతులకు కావాల్సిన మౌలికవసతుల ఏర్పాటుపై దృష్టిపెట్టి కల్పించడం జరుగుతోందన్నారు. మార్కెట్‌యార్డులో మార్కెట్ కమిటీ సిబ్బంది ఆధ్వర్యంలో టమాటా వేలం , కొనుగోళ్లు, అమ్మకాలపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టడం జరిగిందన్నారు. మార్కెట్‌కమిటీ నిబంధనల ప్రకారమే వ్యాపారాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైనా రైతుకు మార్కెట్‌యార్డులో వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, సిబ్బంది నుంచి ఏదేని ఇబ్బంది కలిగినా, బలవంతపు వసూళ్లు చేస్తున్నట్లు అనిపిస్తే.. ఫిర్యాదుల పెట్టెలో ఆధారాలతో సహా ఫిర్యాదు పత్రం వేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్‌కమిటీ సెక్రటరీ అభిలాష్, డైరెక్టర్లు ప్యారేజాన్, వెంకటరమణ, అపర్ణ, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సమాధులు దున్నేయడంపై గ్రామస్తుల ఆగ్రహం

- వద్ద ఇరువర్గాల వాగ్వాదం
- శ్మశానం వద్దే శిబిరాల ఏర్పాటు
- సమస్య పరిష్కస్తామని తహసీల్దార్ హామీ



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న సంగసముద్రం గ్రామస్తులు

గుర్రంకొండ: శ్మశానంలో సమాధులను దున్నేడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొన్న గ్రామస్తులు అక్కడకు చేరుకొవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకొంది. తమకు న్యాయం చేయాలంటూ శ్మశానం వద్దే శిబిరాలు ఏర్పాటు చేసుకొని బైఠాయించారు. తహసీల్దార్ అక్కడికి చేరుకొని సమస్య పరిష్కారం ఇస్తామంటూ హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమనిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... సంగసముద్రం పంచాయతీ షంషేర్‌వలీ దర్గాకు సర్వేనెంబరు 457లో 9.72 ఎకరాల మాన్యం భూమి ఉంది. రెవెన్యూ రికార్డులో ఏ రిజిష్టర్ ప్రకారం ఈ భూమి మసీదు తాత్కాలిక మేనేజర్ పేరుమీదు ఆన్‌లైన్‌లో నమోదు అయి ఉంది. అయితే తాత్కాలిక మేనేజర్ ఎవరనేది కానీ, వ్యక్తులపేరు మీదగానీ సదరు భూమి లేదు. గ్రామంలోని ముస్లింల శ్మశానం కోసం ఈ మాన్యం భూమిలో కొంత భాగం కేటాయించారు. సదరు స్థలంలో సమాధులు పెద్ద ఎత్తున వేసుకొన్నారు. గుర్రంకొండకు చెందిన కొంతమంది వ్యక్తులు సదరు భూమి తమ పేరిట పట్టా ఇచ్చారంటూ శుక్రవారం చాలా భాగం వరకు దున్నేశారు. ఇందులో సమాధులు కూడా ఉండడంతో పెద్ద ఎత్తున సంగసముద్రం గ్రామస్తులు అక్కడి చేరుకొన్నారు. ఇరువర్గాల పెద్ద ఎత్తున వాగ్వాదానికి దిగారు. సమస్యను పరిష్కరించేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని, ఇక్కడే ఉంటామని సంగసముద్రం గ్రామస్తులు శ్మశానం వద్దే శిబిరాలు ఏర్పాటు చేసుకొని అక్కడే బైఠాయించారు. విషయం తెలుసుకొన్న తహసీల్దార్ ఖాజాబీ వెంటనే సంఘటనా స్థలం వద్దకు చేరుకొని రెండు వర్గాల వారితో చర్చలు జరిపారు. ఇరువర్గాలు తమ వద్ద ఉన్న ఆధారాలతో తహసీల్దార్ కార్యాలయం వద్దకు వస్తే విచారించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వివాదం సద్దు మణిగింది. అనంతరం సంగసముద్రం గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ ఖాజాబీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

వాహనాల వేలంలో రూ.4.15లక్షల ఆదాయం

మదనపల్లె : ఎస్ఈబీ మదనపల్లె స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన వాహనాల వేలంలో రూ.4,15,478 ఆదాయం ప్రభుత్వానికి వచ్చినట్లు ఈఎస్ మధుసూధన్, ఏఈఎస్ రాధాకృష్ణ తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్, రాయచోటి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన 21 వాహనాలను వేలం వేయగా అందులో 20 వాహనాలను పాటదారులు కొనుగోలుచేశారన్నారు. వీటికి సంబంధించి వేలంలో రూ. 3,52,100కు వాహనాలను కొనుగోలు చేస్తే జీఎస్టీ రూపంలో రూ.63,378 మొత్తం కలిపి రూ.4,15,478 ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ శ్రీహరిరెడ్డి, ఎస్ఐ అంజాద్‌బాషా, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి

వాల్మీకిపురం: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మూరేవాండ్లపల్లి పంచాయతీ టేకలకోనకు చెందిన అమరాల ఆనంద అనారోగ్యంతో బాధపడుతుండడంతో రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే బెంగళూరుకు చెందిన వైదేహి ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేలా యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిత్యం ప్రజల శ్రేయస్సు కోసమే పరితపిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం 104, 108, క్లినిక్, ఆరోగ్యశ్రీ తదితర వాటిని ప్రవేశ పెట్టి, పేద ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ కిందకి రాని వాటిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నాయకులు వరదారెడ్డి నారదరెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, శీన, కిషోర్, ద్వారకరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో విజిలెన్స్ తనిఖీలు

మదనపల్లె : మండలంలోని వలసపల్లె పంచాయతీ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కడప ఆర్‌వీఈఓ మాసూమ్‌బాషా ఆదేశాల మేరకు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని హారిక గ్రానైట్స్‌ను విజిలెన్స్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రానైట్ దిమ్మలు, పలకలను కొలతలు తీశారు. రాయల్టీ రికార్డ్స్‌కు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. మైనింగ్‌శాఖ అధికారుల నుంచి తీసుకువచ్చిన రిపోర్ట్‌ను, ఫ్యాక్టరీ యాజమాన్యం రికార్డులతో సరిపోల్చి నివేదికను పై అధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ రెడ్డెప్ప, ఏజీ మైన్స్ శ్రీనివాసులు, రాయల్టీ ఇన్స్‌పెక్టర్ టి.ఆదమ్, టెక్నికల్ అసిస్టెంట్ దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిహామీ అమలు తీరు భేష్

తంబళ్లపల్లె: మండలంలో ఉపాధిహామీ పథకం అమలు తీరు భేష్ అని ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ సభలో పాల్గొన్నారు. మండలంలో వారంరోజుల పాటు ఉపాధి పనులపై తనిఖీ నిర్వహించి నివేదికను బహిరంగ సభలో వివరించారు. మండలంలో కొన్ని పంచాయతీలలో కేవలం రూ.18035లు రికవరీకి ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించి, రైతులకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పండ్లతోటలు, పూలతోటలు పెంచుకునేందుకు రైతులను చైతన్యపరిచి ఉపాధిహామీ పథకం ద్వారా తోటల పెంపకం పనులు చేపట్టాలన్నారు. బహిరంగ సభలో జిల్లా విజిలైజ్ అధికారి ప్రకాష్, ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఏపీడీ నందకుమార్‌రెడ్డి, అంబుడ్స్ మెన్ శివప్రసాద్, ఎస్ఆర్‌పి చంద్రమోహన్, ఏపీఓ అంజనప్ప ల్గొన్నారు.

మామిడి కొమ్మల కత్తిరింపుతో ప్రయోజనాలు

– జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు

కేవీపల్లె : మామిడి కొమ్మల కత్తిరింపుతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని నూతనకాలువ పంచాయతీలో మామిడి తోటల్లో పంట కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మామిడి తోటల్లో అడ్డంగా పెరిగిన కొమ్మలను కత్తరించాలని సూచించారు. తద్వారా తెగులు ఆశించకుండా పంటను కాపాడుకోవచ్చునని తెలిపారు. చెట్టుకు సూర్యరశ్మి బాగా తగలండో ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కొమ్మల కత్తిరింపు అనంతరం మామిడి చెట్లపై బ్లైటాక్స్ మందు ద్రావణాన్ని లీటరు నీటికి మూడు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. అనంతరం మామిడి కొమ్మల కత్తిరింపు విధానం చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా సభ్యులు బోడేషావలి, ఉద్యాన శాఖ అధికారి సుకుమార్‌రెడ్డి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

దళితవాడల అభివృద్ధికి కృషి

పీలేరు రూరల్ : మండలంలోని దళితవాడల అభివృద్ధికి కృషి చేస్తామని తహసీల్దార్ ధనుంజయలు అన్నారు. శుక్రవారం మండలంలోని యర్రగుంట్లపల్లె పంచాయతీ ముడుపులవేములవారిపల్లె మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు, తాగునీటి సమస్య, స్మశాన వాటిక స్థలం అన్యాకాంతం అయిందని తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని, అయితే తమకు ఉచిత విద్యుత్ అందలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రమణ, ఈవోపీఆర్‌డీ జయమ్మ, సీసీ బాబు, సర్పంచ్ చంద్రారెడ్డి, దళిత సంఘాల నాయకులు ధరణి, మల్లికార్జున, నారాయణ, రామాంజులు సుధాకర్, గట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

మహల్‌లో పౌరహక్కుల దినోత్సవం

కలికిరి: మండలంలోని మహల్ కూరాకులపల్లిలో తహసీల్దారు భాగ్యలత ఆధ్వర్యంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితుల సమాగ్రిభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.